గొడలి సంగమేశ్వర శతకము

SL. NO. 663

శతకములు

13624

శ్రీ

గూడలి సంగమేశ్వర శతకము

6 OCT 1931

663
11903

గ్రంథకర్త:

జూటూరు లక్ష్మీనరసింహయ్య,
వాకాడు గ్రామము.

1931.

కాపీరైట్ రిజర్వుడు.]
[వెల రు. 0—2—0.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
15	1	యోగిశరణ్యా! యో	యోగిశరణ్యా! సురాగ్రగణ్యా! యో
22	2	వై	మై
24	8	రచింపఁగ	రచియింపఁగ

శ్రీ

గూడలి సంగమేశ్వర శతకము.

గ్రంథకర్త.

జూటూరు లక్ష్మీనరసింహయ్య

వాకాడు గ్రామము

కాపీరైటు రిజర్వుడు. వెల రు. 0—2—0

Printed at the

VAYUNANDANA PRESS,
KAVALI.

1931.

మనవి

మహాశయులారా!

గూడూరు తాలూకా గూడలియను గ్రామంబునొద్ద శ్రీసువర్ణముఖీ చూతమహానదులు సమాగమంబగుటయుఁ దత్తీరంబున, శ్రీకామాక్షీ సంగమేశ్వరులు, నివసించియుండుటయు, నందుఁ బ్రతిమేష సంక్రమణంబునను బ్రహ్మోత్సవం బతివిభవంబుగఁ జరుగుచుండుటయు, లోకవిదితంబ. నేను తత్ప్రాంతవాకాడు గ్రామనివాసినౌట, నీసత్క్షేత్ర మాహాత్మ్యముం దలంచి పరమానందమ్ముం బొందియుండి, నామిత్రులు గొందరీ క్షేత్రమహిమం బొక శతకరూపంబున, నిత్యస్తోత్రానుకూలంబుగ వ్రాయ నన్నుం బ్రోత్సహింప, నేను నీనదీసంగమ సంగమేశుల సంకీర్తనంబు జన్మసాఫల్యంబగునని దీని వ్రాయఁబూనితి. కాని అస[illegible]నగుటవలనను, ప్రాచీనవిషయ సిద్ధాంతానుకూలమగు నెట్టి మాత్రికలు దొరకనందునను, జాల లోపములుండనగు. వానికై, ప్రాజ్ఞులు మన్నింతురుగాక. మరియు దీనఁగల లోపముల సవరించుటకై, గూడూరు హైస్కూలు ప్రధానాంధ్రపండితులును ఉభయభాషాపాండిత్య ధురంధరులును, లక్ష్మీకటాక్ష', 'వివేకతరంగిణీ' త్యాద్యనేక గ్రంథకర్తలునగు శ్రీమా

ఉ॥ వే॥ కాండూరు కృష్ణమాచార్యులవారిని ప్రార్థింప వారు పరమానుగ్రహముంచి ఆమూలాగ్ర మవలోకించి సవరించి యచ్చొత్తింప నాజ్ఞనొసంగిరి. కావున వారికి, నిరంతరమభివందనంబులర్పించువాఁడ. ఇందెందైన పొరబాటున సవరణకుఁ దప్పిన తప్పులుండిన నయ్యవి నాయవియ.

ఇట్లు విధేయుఁడు,

జూటూరు లక్ష్మీనరసింహయ్య.

గ్రంథకర్త.

ఓం

జూటూరు లక్ష్మీనరసయ్యగారు రచియించిన 'శ్రీగూడలి సంగమేశ్వరశతకము' నామూలాగ్రము దిలకించితి. ఇందు నీ కవి యభిప్రాయము, కేవల భక్తిరసైక భూయిష్ఠము, భగవత్ప్రార్థనావిషయైక ముఖ్యము. మొత్తముసఁ బద్యములు స్వభావ మధురంబులుగను గడుంగడు శ్రావ్యంబులుగనున్నయవి. ఇట్టి పవిత్ర గ్రంథంబులందేవేని లోపంబులున్న నవి పరిగణనీయములుగావని నాయభిప్రాయము. ఇక్కాలమునను సరించి యే నవలలో గాథలో వ్రాయక వీరు ప్రాచీనులవలె, దైవస్తుతి రూపముగ శతకముల రచియించి ధన్యతములగుచున్నారు. వీరిదివరకు శ్రీనాగేశ్వరశతకము, వేణుగోపాలకృష్ణశతకమును వ్రాసి యచ్చొత్తించియున్నారు. అందు, శ్రీకృష్ణశతక మేక (ల) కారప్రాసమున వ్రాసియున్నారు. యివిగాక కమలవతీ వసంతము (నాటకము) వ్రాసియున్నారు గాని యదియింకను ముద్రితము గాకున్నయది. వీరి కవితాధార యనర్గళముగఁ బ్రవహించుచున్నదియనుటకు వీరి పద్యములనడకయే సాక్ష్యము. భాషాభిమానులగు వారెల్లరు నీకవి కింకను గొన్ని గ్రంథములవ్రాయఁ బ్రోత్సహింతురు గాక. సర్వశ్రేయములొసంగి, భగవంతుఁడు వీరిని సదారక్షించుగాత.

ఇట్లు,
పయిడిపాటి సుబ్బయ్య
నెన్నూరుపాడు గ్రామము,
కందుకూరు తాలూకా

ఆశీర్వచనము

సీ॥ శ్రీవైశ్యకులవార్ధి ♦ శీతాంశుఁ డననొప్పి
దినదిన మభివృద్ధి ♦ నెనసెనెవఁడు
స్థిరకీర్తిఁ గాంచిన ♦ శ్రీ కోటిలింగాల
వంశోద్భవుండయి ♦ వరలెనెవఁడు
ఘన పుస్గసిలగోత్ర ♦ మునఁబుట్టి బంధుల
కల్లారుముద్దుగా ♦ నమరెనెవఁడు
గంగాధరునిగొల్చు ♦ రంగయ శ్రేష్ఠికిఁ
బుత్రుఁడై జన్మముఁ ♦ బొందెనెవఁడు

గీ॥ అట్టి శివరామనాము న ♦ య్యనఘచరితు,
సుగుణగణ మణిభూషితు ♦ సుందరాంగు,
నాయురారోగ్యభాగ్య సౌ ♦ ఖ్యములనొసఁగి,
సంగమేశుండు రక్షణ ♦ సలుపుగాత.

చ॥ తనజనకుండు శంకరుని ♦ దాసుఁడుగావున కీర్తిశేషుఁడై
చనినను, శాశ్వతంబగు య ♦ శంబును దండ్రికిఁ గూర్ప సంగమే
శునిశతకంపుముద్రణకు ♦ సొమ్మొసఁగెన్, శివరామగుప్త త
జ్జనకుని స్థాపకార్థముయి ♦ శాశ్వతమై శతకంబె సంగుతెన్.

ఉ॥ బాలకుఁడై దనర్చి దమ ♦ వారలలోనఁ బ్రసిద్ధిఁ గాంచి, యే
కాలము దావకీయ పద ♦ కంజములన్ భజియించియుచ్చకున్
జాలినదివ్యమిచ్చిన య ♦ శస్కుని నాశివరామగుప్తునో
బాలశశాంకమౌళి! దయఁ ♦ బాలనసేయుము సంగమేశ్వరా!

శ్రీగణేశాయనమః

శ్రీగూడలిసంగమేశ్వరశతకము.

ఉ॥ శ్రీకరుఁడంచుఁబండితులు * చెప్పెడిపల్కుల నాలకించి నే
మీకరుణార్ద్రదృష్టులన * మేయముగాఁబడయంగఁగోరి పు
ణ్యాకరమైనయీశతక * మార్యులసత్కృపఁ జెప్పఁబూనితిన్
శ్రీకమలాసనాదిసుర * సేవిత! గూడలిసంగమేశ్వరా!

ఉ॥ సారములేనిసంసృతి వి * శాలసముద్రము సంతరింపఁగా
నేరనినమ్ముఁబ్రోవుము వి * నిర్మలయుష్మదమోఘపాదపం
కేరుహ నౌక మాకొసఁగి * కేవలసౌఖ్యమునిమ్ము, శంకరా!
మారహరా! పురాంతక! యు * మాధవ! గూడలిసంగ...

చ॥ మదనహరా! మహాత్మ! సుర * మాన్యమహామహిమోన్న
తా! భవ
త్పదవనజమ్ములన్ బరమ * భక్తిని మానసపీఠినిల్పి నే
వదలకగొల్చువాఁడ సభ * వా! భవ! మోహభవదూర! సర్వసం
పదలనొసంగిమమ్మెపుడు * మన్నుముగూడలిసంగమేశ్వరా!

ఉ॥ శైలసుతామనఃకుముద*చంద్ర! మహారజితాద్రివాస! యో
కాలమదాపహార! లయ * కాలవిభాసురఫాలనేత్ర! సం
పాలితభక్తలోక! సుర * పాలనతత్పర! దీనపోషకా!
యేలుము మౌనివంద్య! ఏము * నెప్పుడు గూడలిసంగ...

ఉ॥ బాలదివాకరప్రభ వి * భాసిలు కెంజడలొప్ప నవ్య వా
గ్జాలము ఘల్లుసిల్ల నల * కాపురపాలుఁ డుమిత్రుఁ బ్రోచు నే
కాలముఁ జేఁకొల్వ నవి * కాసుఁడ వైకొలువుండునట్టి యో
నీలగళా! మహాఘముల * నెట్టుము గూడలిసంగమేశ్వరా!

ఉ॥ బాలకుఁడైన మౌనిసుతు * ప్రార్థన చేముదమందికిన్క చేఁ
గాలుని గూలఁ దన్ని లయ* కాలభయంకర మూర్తివౌచు, నా
బాలుని గాచి త్వచ్చరణ*భక్తిఁ జిరాయువొసంగు నట్టి యో
బాలశశాంకమౌళి! వెతఁ* బాపుము గూడలిసంగమేశ్వరా.

ఉ॥ మౌళి నిజంద్రఖండమును * మస్తకమందున దేవగంగయుఁ
వ్యాళము వక్షమందు మద*వారణచర్మము దేహమందు పెం
గూళలఁ జంపఁగాను నెల * కొన్న పినాకము హస్తమందు ధా
రాళముగాను గల్గిన ప * రాత్పర! గూడలిసంగమేశ్వరా.

ఉ॥ సారతరా! పరాత్పర! వి * శాలగుణాకర! శంకరా! హరా!
సారవిహీనఘోరభవ * సాగరతారణముక్తికారణా!
ధీర! ధనుర్ధరా! మహిత * తేజ! కృపాంబునిధీ! సుధీనుతా!
మారవిదార! నీకిదె న * మస్కృతి గూడలిసంగమేశ్వరా!

ఉ॥ మాగహారా! కృపాకర! యు * మావర! చంద్రధరా! గు
ణాకరా!
పారదతారభాసుర! సు * వర్ణమహీధరధీర! దీనమం
దార! మహాసురప్రకర * దండధరా! హర! మంగళాకరా!
శూరవరా! నమోస్తు కృపఁ * జూడుము గూడలిసంగ...

ఉ॥ పారములేని సంసరణ ♦ వారిధిని మునుంగితిఁగాని యిం
పారఁగ నీదుభక్తిపర ♦ మార్గముఁ గోరుట లేదు మూఢసం
చారమెగాని నీకు నుప ♦ చారము చేయుట లేదు ఘోరసం
సారముఁ బాపుమయ్య! నతి ♦ సత్ప్రద గూడలి సంగ...

ఉ॥ శ్రీలనొసంగుమా గిరిశ! శేషవిభూషణ! యీతిబాధలం
దోలుము, శత్రుబాధఁ గృప ♦ తోఁ దొలఁగింపుము, భూతబాధలం
దూరఁగఁ జేయుమా సకల ♦ దుఃఖములన్ హరియింపు మాకమం
జాలిదలంచి రక్షణము ♦ సల్పుము గూడలిసంగమేశ్వరా.

ఉ॥ పాపము పేరి హాలహల ♦ పాయివియైరుణించి, మా
దు సం
తాపములెల్లఁ దీర్చి స ♦ నాతన! ప్రోవఁగ నెంచుమమ్ము నో
తాపసలోకపాల! యిదె ♦ దండములిత్తుము వేనవేలు నీ
దాపునఁ జేర్పుమయ్య! భవ ♦ తారక! గూడలిసంగమేశ్వరా.

చ॥ తొలుతనజాండమంతయును ♦ దోయమయంబుగనందు
వేళలో,
వెలుఁగుగనున్న దేవుఁడవు ♦ వేదమయుండవు నిర్మలుండవై
వెలుఁగుచునుండువాఁడవని ♦ చెప్పుచునుందురు సర్వతత్త్వవే
దులయిన పండితోత్తములు ♦ ధూర్జటి! గూడలిసంగ...

ఉ॥ నీశుభనామమంత్రమున ♦ నిర్మలమానసులై చెలంగి దు
ష్టాశలనెల్లఁబాసి సక ♦ లార్థములంగడురోసి, కామము
పాశముఁగోసివేసి శుభ ♦ భావమునందెద రెల్లవారు స
ర్వేశ! భవత్కటాక్షమున ♦ నీభువిగూడలి సంగమేశ్వరా.

చం॥ పరశివ! తేనమోస్తు, సత ♦ భక్తజనావన! తేనమోస్తు శం
కర! భవ తేనమోస్తు, స్మర ♦ గర్వహరా! హర! తేన
మోస్తు, ని
ర్జరగణపూజితాంఘ్రిజల ♦ జాత! సనాతన! తేనమోస్తుస
త్కరుణ నిరంతరంబు ముముఁ ♦ గావుము గూడలి...

ఉ॥ ఏమహనీయులోగద మ ♦ హేశ! భవచ్చరణాంబుజంబుల
న్నేమమునంభజింపుచును ♦ నిత్యముఁగోరిక లెల్లవీడి ! నీ
నామముసంస్మరించి జన ♦ నంబు లయంబును లేనియట్టిసి
ధామముఁజేరువారలు ము*దంబునగూడలిసంగమేశ్వరా !

ఉ॥ భోగివిభూషణా ! త్రిదశ ♦ పూజిత ! శంకర ! శూలపా
ణి ! యో
యోగిజనాగ్రగణ్యా ! సుర♦యూథశరణ్యా !వినమ్రపుణ్యదా!
త్యాగగుణాన్వితా ! విధివి ♦ ధానకళాకుశలాంతరంగ ! స
ర్వాగమవేద్య ! ప్రోవుము శి ♦ వాన్విత ! గూడలిసం...

ఉ॥ వామశరీరమందున భ * వానియు,శీర్షమునందుగంగయుఁ
సోముఁడుఫాలభాగమున * సుందరకుక్షినిసర్వలోకముల్,
పాములు వక్షమందు, నిజ ♦ భక్తులు పార్శ్వములందుఁ
గల్గు నో
స్వామి ! త్వదంఘ్రిదర్శనము ♦ సంగుము గూడలి ...

ఉ॥ సొమ్ములటంచుఁదాల్చితివె ♦ సుందరరత్నసమేతభోగి రా
జమ్ముల, భూతిలేపనముఁ ♦ జందన చర్చలటంచుఁ దాల్చితే,
నమ్మినవారిఁ బ్రోచుట ఘ ♦ నమ్మని తాల్చితె యోషధీశుఁ, బు
ణ్యమ్మని గంగఁ దాల్చితె, గు ♦ ణాశ్రయ! కూడలి సం...

చ॥ మునివరులెల్లనీదు పద ♦ ముల్ భజియించుటఁగాదె పాపకా
ననమును దాటి పుణ్యపద నంబున వాసముఁ జేయుచుంట, నిన్
మనమున నిల్పువారలు స ♦ మస్తసుఖంబులఁ బొందకుందురే
నినుశరణంబు వేఁడెదను ♦ నిత్యము కూడలిసంగమేశ్వరా

చ॥ జననమునొంది నందులక ♦ జస్రము నీపద పంకజమ్ములన్
మనమున నిల్పి నిశ్చల స ♦ మాధిని నీస్మరణంబు సేయుటే
ఘన, మటుగాక వ్యర్థముగఁ ♦ గాలముఁ బుచ్చినవానిజన్మమా
శునకపుజన్మమై తనరుఁ ♦ జూడఁగ కూడలిసంగమేశ్వరా॥

చ॥ పరమశివా! త్వదీయ పద ♦ భక్తులలోఁ గఠినాత్ముఁడనై
పరగెడు నాదు మానసము ♦ బండ, యటుంచుటఁ గోమ
లంపు నీ
చరణతలంబు నొచ్చునని ♦ క్ష్మాధరమందు భవానితోడఁగా
పురమును జేయుచుంటి కద ♦ పూర్వమె, కూడలిసంగ...

చ॥ సురవరమస్తకాగ్రపరి ♦ శోభితదివ్యకిరీటకోటి సుం
దరతరరత్నరుగ్ద్యుతిప ♦ దాబ్జసుగంధమరందబిందుపా
నరతిని మాకొసఁగి కరు ♦ ణన్మము నెప్పుడుఁ బ్రోవుమయ్య యో
గిరివరజాత్మపంజరపు ♦ కీరమ ! కూడలిసంగమేశ్వరా.

ఉ॥ బాలకురంగశూలములఁ ♦ బాణితలంబులయందు, సోము
నిక్
ఫాలమునందు, నయ్యమర♦వాహిని శీర్షమునందు, నుగ్రకా,
కోలముఁ గంఠమందు, వర♦గూఢపదంబురమందుఁ, గల్గుగౌ
రీలలనార్ధదేహా! శివ! ♦ శ్రీకర! కూడలిసంగమేశ్వరా!

చ॥ స్మరహార! మమ్ముఁ బ్రోవ భర ♦ మా, పరమార్థులఁ ద్రో
య న్యాయమా,
మురహరుఁ జేరి కావుమని ♦ మ్రొక్కుదుమా, యటుసేతు
మన్న, మీ
కిరుపుర కొక్కరూపమని ♦ యే, మదిఁ దోఁచు నుండఁ
గాన, యో
పురహార! లింగరూప! మముఁ ♦ బ్రోవుము కూడలిసం...

చ॥ విషభర సర్పజాలముల ♦ వేదనఁ బాపవె మేనఁ దాల్చి, యా
మిషమునొసంగు భక్తులకు♦ మేలొనరింపవె, మానిపుత్రునా
శిషములొసంగి ప్రోచియము♦ శిక్షితుఁ జేయవె, బాలుఁ
డంచు నే
మృష వచియింపఁగావు పర ♦ మేశ్వర కూడలి సంగ...

చ॥ కనుపడు విశ్వమంతయును ♦ గల్పితమంచుఁ దలంచి నిత్యమై
ఘనమయి స్వప్రకాశము న ♦ ఖండము నౌ భవదీయ తేజమే
మనమున సత్యమంచు నస♦మానమటంచును నిశ్చయించినే
ననయము నిన్నుఁ జేరితి ని ♦రంజన! కూడలిసంగమేశ్వరా.

ఉ॥ జాయయుఁబుత్రి మిత్ర పరి ♦ చారక గోగణ వస్తు
సంతతుల్,
శ్రీయును, రూప యౌవన వి ♦ శేషసుఖంబులు, మందిరం
బులున్,
గాయము, శాస్త్ర జాలములుఁ, ♦ గమ్రి సువర్ణ విభూ
షణావళుల్,
బాయక యుండునే? త్రిపుర ♦ భంజన! గూడలిసంగ...

ఉ॥ ఎయ్యవి శాశ్వతంబులని ♦ యెంతు, మరెవ్వరి నాశ్ర
యింతు రా
వయ్య యటంచు, నెవ్వరిఁ ద్వ ♦ దన్యుల వాకిటనగోరి
పిల్తు, మా
యయ్యలుఁదాతలున్ నుత జ ♦ నావనుఁడంచన విందు,
నిన్ను నేఁ,
గుయ్యిడు వాఁడఁ, గావు నను ♦ గొబ్బున గూడలిసంగ...

ఉ॥ తల్లియు నీవయందరకుఁ ♦ దండ్రివినీవ, మదీయవాక్యముల్
గల్లలుగావు లోకమునఁ ♦ గల్గిన వస్తువులెల్ల నీవ, యో
ఫుల్లసరోజ నేత్రి సఖ! ♦ పుణ్యులు నీవద భక్తులే,కదా
యెల్లవిధంబుల న్మనుప ♦ వే, మము గూడలిసంగమేశ్వరా.

ఉ॥ నీయురమందు హారమయి ♦ నెక్కొని శేషుఁడు ధన్యుఁడ
య్యె, నీ
బాయక మౌళినుండి శశి ♦ పాపవిదూరుఁడునై చెలంగె,నీ
కై యొక కన్యనిచ్చి వలి ♦ గట్టుసమున్నతికెక్కె, నేత్రమై
వాయుసఖుండు శుద్ధుఁడయి ♦ వర్తిలె గూడలిసంగమే...

చ॥ రజితనగాధివాస! వృష♦రాడ్వరవాహ! పిశాచనాథ! యో
గజపతిచర్మవస్త్ర! ముని ♦ గానవిశేష వికాసితాసనా!
సుజనవిహార! దైత్యకుల ♦ సూదన! వేదనినాదమోదితా!
వృజిన విదూర! ప్రోవు మతి ♦ వేగమ గూడలి సంగ...

చ॥ విషము గళంబునందను వి * భేదనదక్షసుపర్వ నిమ్నగా
విషము శిరంబునందు, జన * భీకర తీక్ష్ణ దవాగ్ని దీప్తదు
ర్విషధరపాళి వక్షమున, ♦ వేడ్క ధరించితి వౌర ధీరయీ
విషములయందు నొక్కటియు * వీఁడవు గూడలి సం...

చ॥ నినుశరణంబుఁగోరితిని*నీకు నతుల్ ఘటియించుచుంటి ని
న్ననవరతంబు మానసము * నందున ధ్యానముసల్పుచుం
టి నే
మనినను మంచిదంటి జగ * మందున నీసరిలేరయంటి నో
మనసిజవైరి! మమ్ముఁ గను * మా, శివ! గూడలిసం...

చ॥ శివ నిను నమ్మికొంటినినుఁ * జిత్తమునన్ స్మరియించుచుం
టి, మా
నవునకు నిన్నుఁ గొల్చుట ఘ*నమ్మని పెద్దలు సెప్పవింటి, నీ
యవని నరాకృతిన్ జనన*మందుట సార్థకమెట్టులౌను నిన్,
దవిలి భజింపకున్న విబు * ధస్తుత! గూడలిసంగమేశ్వరా

చ॥ నవవిధ భక్తులివ్వియని * నాకొకటైనను దోఁచలేదు నే
నెవరినిఁ బ్రోవుమంచు వచి*యించుటలేదొక నిన్నుఁ దక్కఁగా
రవమున నన్నుఁ బ్రోవుము హ * రా! పరమేశ్వర! దీన
రక్ష యే
భువిఁ బురుషార్థమంద్రు ముని * ముఖ్యులు గూడలిసం...

ఉ॥ శంకర! పుణ్యమానస వ * శంకర! భక్తసమూహ పావనా
శంకర! దుష్టమానస కృ * శంకర! లోకతమోపహ ప్రకా
శంకర! దైత్య జాల వివ * శంకర! పంకజనేత్రమిత్ర! నీ
కింకరుఁడంచుఁ బ్రోవు మఘ * కృంతన! గూడలిసంగమేశ్వరా

చ॥ ఒకరికి సర్వసంపదల * నొప్పఁగఁ గూర్తువు మిక్కుటంబుగా,
నొకరికి ఘోరదుఃఖముల * నొందగఁ జేసి కృశింపఁ జేతు, విం
కొకనిని దేవమంత్రివలె * నుత్తమవిద్యల నిచ్చి ప్రోచి, వే
రొకనిని మూర్ఖుఁ జేయుదువ * హా శివ! గూడలి...

ఉ॥ బాలకమూక పంగు జడ * వాతుల తుందిల కాణ రీణ వా
చాల విమూఢ దుష్టజన * సంఘములన్ సృజియించి, వా
రలన్
బాలనసేతు, సర్వమును * బ్రాక్తన కర్మ ఫలానుమేయమౌ
జాలములంజరించుఁగద * శంకర! గూడలిసంగమేశ్వరా!

చ॥ విసమును మ్రింగ నేల? జల * వేగము నౌదలఁ దాల్ప నేల? సా
హసమున భూత జాలముల * కాధ్యుఁడవై చరియింప నేల! సా
ధ్వసమగు వేసమేల? మద * వారణచర్మముఁ దాల్ప నేల యో
కుసుమశరారి! యోగ్యమను * కొంటివె గూడలిసంగ...

ఉ॥ ఎద్దును నెక్కనేల సతు ♦ లిద్దరు నీవును బద్దువట్టి, వా
రిద్దరు దివ్యవస్త్రముల ♦ నెప్పుడుఁ గట్టుచు నుండ నీవు నీ
పెద్దరికంబు వోవ నిరు ♦ పేదదిగంబరివౌచు నుండఁగా
ముద్దగుచుందునే! విబుధ ♦ పూజిత గూడలిసంగమేశ్వరా॥

చ॥ నిరుపమనామ నీజపము ♦ నిత్యముఁజేయుచు నుండునట్టినే
ర్పరు లఘుబంధ సంఘమెడఁ♦బాసిభవాబ్ధిని దాటుచుందు రీ
పరమ రహస్యముం బుధులు ♦ వల్కుచునుండఁగ లెక్క సేయ కీ
నరులు చరించుచుందురు ఘ * నంబని గూడలిసంగ...

ఉ॥ భానుఁడు దానదెట్టిఘను * ప్రాపున వెల్గుల కాధ్యుఁడయ్యె, న్స్వ
ర్భానుఁడు నెట్టి సద్విభు సు ♦ భావమునం దలపూత్రి ముండియున్
బూనెను బ్రాణముల్, విబుధ ♦ పుంగవు లేమహనీయుఁ గొల్చుటన్
జ్ఞానముఁబొంది రట్టి శివ! ♦ శంకర! గూడలి సంగమే...

ఉ॥ పూర్వమగ స్త్ర్యమాని తప♦ముందగఁజేయఁగనింపుఁజేరి స
త్పర్వదినంబు సందునఁ బ్ర ♦ భాతపువేళ మునుంగఁగోరి తా
నుర్విని నక్షమాలికల ♦ నుంచి జలంబులఁగ్రుంక మాలికల్
సర్వము నీవయైతి విది ♦ సత్యము గూడలి సంగమే...

ఉ॥ అంతట నీదుభక్తులు మ♦హాత్ములు నందరు నీదులింగముం
వింతగఁజూచి నిన్నిచట♦వేడ్కఁబ్రతిష్ఠను జేయఁబూనియా
ప్రాంతపుఁజోటులన్నిటి శు ♦ భంకరభంగి నలంకరించి యా
చెంతను హోమకుండములుఁ ♦ జేసిరి గూడలి సంగ...

ఉ॥ యాగపు వేదికల్ గను వి ♦ హారపు పందిళులెన్నొ వేసి ని
న్నాగమరీతి వేదవిదు ♦ లందరు నంమఁబ్రతిష్ఠ సేయ భూ
భాగమునందు భక్తులకు ♦ భాగ్యము భోగ్యము లెల్లనిచ్చుచున్,
భోగములొందవే? దిశలు ♦ మ్రోయఁగ కూడలి సం...

ఉ॥ హేమముచుట్టుఁ దిన్నెలవి * యొప్పగ నెచ్చట వేసియుంచిరో,
యామహితప్రదేశ మిపు ♦ డాదర మొప్పఁ బ్రజానివాసమై
క్షేమమెలర్పుచుండెఁబురి ♦ తిన్నెలపూడి యనంబ్రసిద్ధమై
క్షేమముఁగూర్పు మాపురికి ♦ శ్రీకర! కూడలి సంగ...

చ॥ వరమహిమోన్నతంబుగ సు ♦ వర్ణముఖీ ఘన చూతవాహినుల్,
స్థిరముగ నేకమై మలలఁ ♦ జీలుచునుండెడుచోట మేటియా
పురమభివృద్ధిగాంచె జన ♦ పుంజము కూడలి యంచుఁబల్కు నీ
ధరఁ గన దీని సాటి కల ♦ దా పురి కూడలిసంగమేశ్వరా

ఉ॥ కూడలియందు నీవు నెల ♦ కొన్న శతంబున నిన్నుఁగొల్చుచున్
బోడిమిమీఱ దుందుభులు ♦ మ్రోయఁగ సూర్యుఁడు మేషరాశిలోఁ
గూడెడునాఁడు పెండ్లిఁగను ♦ గొప్పగఁ జేయుచు నీదు కీర్తనల్,
పాడుచునుందు రందలి ని ♦ వాసులు కూడలిసంగ...

ఉ॥ తమ్ములవిందు మేషమునఁ ♦ దార్కొను కాలమునందు ముందుగాఁ
దొమ్మిదిరోజులుం వివిధ ♦ తూర్యరవంబులు బోరుకొల్వమో
దమ్మున నుత్సవంబులు స ♦ తంబును జేయుచు సొంపు నింపు కొం
దమ్ములఁబూజసల్పుదురు ♦ తృప్తింబడ గూడలి సంగ...

ఉ॥ శ్రీహర! భక్తులెల్లనిను ♦ జిన్మయుఁడంచుఁదలంచి నీధ్వజా
రోహణ పుణ్యకార్యమతి ♦ లోకమనోహర వైభవాఢ్యస
న్మోహనలీలఁ జేయుచున ♦ మోనమ యుందురు వారు గాదె, ని
త్యైహిక పారలౌకిక సు ♦ ఖార్థులు గూడలిసంగమే...

ఉ॥ పోడిమితోడ నీదుపద ♦ ముల్ భజియింపుచు భక్తసంతతుల్,
వేడుక మీరఁ గొండఱు న ♦ వీనవిధంబున వైభవోన్నతుల్
చూడగఁజూడ నింపుఁగను ♦ సొంపువహింపఁగ శేషసేవయుం,
మూడవనాఁడు సేతురతి ♦ పొల్పుగ గూడలి సంగ...

ఉ॥ అంతట భృంగిసేవ యను ♦ నట్టిమహోత్సవ మాచరింతు ర
త్యంతము లోచనోత్సవము ♦ నై విలసిల్లగఁ జూపరెల్లరుం,
సంతసమంది యేమనఁగ ♦ జాలుదు మీ విభవంబటంచు వా
రెంతయు భక్తితోడనుతి ♦ యిఁతురు గూడలి సంగ...

చ॥ ప్రిజలతి మోదమందఁదమ♦రావణసేవ నొనర్పఁబూని త్వ
ద్ధ్వజనము సేయుచుర్ వివిధ♦భంగుల నుత్సవవేళలందు నీ
నిజపదపద్మయుగ్మమును ♦ నిర్మలమానసపీఠినిల్పుచుర్,
భుజములనిన్ను మోచికొని ♦ పోదురు గూడలిసంగ...

చ॥ పదపడి నందిసేవ జరు ♦ వం జతనంబొనరింతు రద్దియే
గద తిరునాళ్ళలోనఁదల ♦ కట్టననొప్పెడునట్టి యుత్సనం
బదియగదా ప్రిజాసముద♦ యంబు విశేషముగాను జేరఁగా,
మొదలిడు వాసరంబు సుర ♦ పూజిత గూడలిసంగ...

ఉ॥ పన్నగభూష! నీదుపద ♦ భక్తులు దివ్యరథోత్సవంబు నీ
కన్నివిధంబులర్ విభవ ♦హర్షములుప్పతిలంగఁ జేయుచుర్
బున్నముఁబొందుచుందురిటు ♦ పొద్దునసల్పుచు రాత్రి
బల్లకిర్,
సన్నుతభంగి నుత్సవము ♦ సల్పరెగూడలిసంగ మేశ్వరా.

చ॥ హిమనగరాజపుత్త్రికి మ ♦ హేశ్వర ! నీకును వేడ్క
మేష సం
క్రమణమునందొనర్తురు క♦ర గ్రహణోత్సవ తీర్థవాదులర్
బ్రిమదమునిండ నయ్యెడ శు ♦ భంబులఁగోరుచు మాన
వాళి సం
గమజలమందుఁగ్రుంకెదరు ♦ గా శివ! గూడలి సంగమే...

ఉ॥ ఓపరమేశ! నీకరుణ♦నొందగఁగొందఱు పుణ్యమానసుల్
నీపదభక్తియుక్తులయి ♦ నిగ్రగేయవిమానసేవ స్వ
ర్గాపరవైభవోన్నతము♦గా నొనరింపరె? చూచువారి సం
తాపము వాయునట్లు జిత ♦ దర్పక! గూడలి సంగమే...

ఉ॥ వింతగ భక్తులెల్లఁ గడు ♦ వేడుక మీఱఁగ దోపుసల్పి పై
సంతస మొప్పఁగా సుజన ♦ సంతతులెల్ల నుతింప మీరు నే
కాంతపు సేవసల్పి దర ♦ హాసముఖాంబుజమైన గౌరితో
నంతిపురంబుఁ జేర్పరె సు♦రార్చిత! కూడలి సంగమేశ్వరా

ఉ॥ కొందఱు మానవోత్తములు ♦ గొందఱఁ గోరి ధనంబుఁ గూర్చి ప
ల్విందులు బ్రాహ్మణాళి కొన♦రించుచు నుత్సవ వేళలందు నా
నందముఁ గూర్చుచుందురు ఘ♦నంబుగఁ దక్కిన జాతివారికిన్
గొందఱు భోజనంబు లొస ♦ గూర్తురు కూడలి సంగ...

చ॥ ప్రతిసమయందు మేషమున♦భానుఁడు సొచ్చెడివేళ నీనదీ
ద్వితయ సమాగమంబు గల♦దివ్యజలంబుల స్నానమాడినన్
క్షితి నిహముం బరంబుఁ దగఁ♦ జేకురు నిష్టఫలంబులబ్బు సం
తతియును వృద్ధిఁబొందు నిది ♦ తథ్యము కూడలి సంగ...

ఉ॥ పాత్రమునౌ మహానదియుఁ♦బర్వతమున్ శివకేశవాదు లీ
ధాత్రి నివెందుఁబొందుపడి ♦ తప్పకయుండునో దాని భాస్కర
క్షేత్రమటంచుఁ బండితులు♦ చెప్పుచునుందురు నీదుసన్నిధిన్
జిత్రముగా నివన్నియును ♦ జేరెను కూడలి సంగమేశ్వరా

ఉ॥ చెప్పుదు భాస్కరాఖ్యమగు♦ క్షేత్రమటంచని దీని నిక్కమై
యొప్పును నాదుమాట యిది ♦ యీనాన మొప్పైన మహత్వమిట్టులే
గొప్పగ నుండునే? జనులుఁ గూడుదురే? విభవంబుగల్గునే?
చెప్పుము నీవ భక్తజన ♦ సేవిత! కూడలి సంగమేశ్వరా.

ఉ॥ ఓసుకుమార! మారహర! ♦ యోగిశరణ్య! యో
భాసురదేహ! శైలతల♦వాస! మునీంద్రమనోంబుజాతసం
వాసితపాదపద్మ! ముని ♦ వంద్య! సువర్ణముఖీతటోత్తరా
వాస! మహేశ! బ్రోవుము శి ♦ వాప్రియ! గూడలి...

ఉ॥ గూడలిసంగమంచు నది ♦ గొప్పమహాత్మ్యవమంచు వేడ్క నేఁ
జూడగఁబోదునంచుఁగడు♦సొంపది చూచుటకంచు నద్ది యే
నాఁడొ కదా యటంచు పది♦నాళ్లకు ముందరనుండి యోజనుల్
వాడుచు నుందు రందలి ని ♦ వాసులు గూడలి సంగ...

చ॥ జగమునఁగల్గు వస్తువులు ♦ జాలఁగ నీదు మహాత్మ్య వంబునం
దగణిత వైభవంపు విధి ♦ నంగడు లెల్లనువచ్చి చేరి క్రం
దుగఁ గ్రయవిక్రయాగతుల ♦ తో నిబిడీకృతమై విరామమే
యగుపడ దేమిచోద్యమొ? మ ♦ హేశయ! గూడలి...

చ॥ పసుపును గుంకుమంబు ఫల♦వర్గముగంధము వక్కలాకులుం
బసునిచయంబు గప్పురము♦వస్త్రయుగంబును నారికేళముల్
పసగల భక్ష్యభోజ్యములు♦పానకముల్ మఱి ధూపదీపముల్
కుసుమగణంబులిచ్చి నిను ♦ గొల్తురు గూడలి నంగమే...

ఉ॥ కొందఱు వేదపాఠముఁ,♦గొందఱుఁబూజలనుత్సవంబులుం
గొందఱు నన్నదానముఁ గొందఱు శీతలవారిదాత్రతం
గొందఱు పాంథసత్కృతులఁ ♦ గొందఱు సత్రమహాప్రతి ష్ఠలం
బొందిరి పుణ్యముం సుఖము ♦ భోగముః గూడలి సంగమే.

ఉ॥ కొందఱుపుత్రసంపదలఁ♦గొందఱు గామ్యధనాదిలాభముల్
గొందఱు దేహసౌఖ్యములఁ ♦ గొందఱు గోర్కులఁబొంది
రయ్య! పై
గొందఱుశత్రుబాధలను ♦ గొందఱు రోగపిశాచబాధలన్
గుందుచు పీడిరయ్య! నిను ♦ గొల్చుట కూడలి సంగమే...

ఉ॥ ఒప్పుగ వెండికొండపయి♦నుండియు బంగరుకొండ చేతిలో
నెప్పుడుఁబాయకుండియు ధ ♦ నేశ్వరుఁడెంతయుఁగూర్మి
మితుఁడై
దప్పక చెంత నుండియు స ♦ దా జగదీశుఁడవౌచునుండినీ
కప్పులు నెత్తిపైఁగలవు ♦ గా శివ! కూడలి సంగమేశ్వరా.

ఉ॥ తల్లియు గోపమూనుట క ♦ తంబునఁబిల్లలఁగొట్టినంత నా
పిల్లలు దల్లిఁబాసి చని ♦ వేఱగువారలఁ బట్టుకొందురే ?
తల్లియు పిల్లలన్ దిగిచి ♦ తత్క్షణమే దగ నూఱడింపదే?
సల్లలితాంగ! యట్లు కృప♦నల్పుము కూడలి సంగమే...

ఉ॥ మమ్ముకబ్రోవుమయ్య! సుర♦మాన్యచరిత్ర! పవిత్రగాత్ర! నీ
సొమ్మని మమ్ముఁజేకొనుము♦సుమ్ము భవద్దయ యెట్లువచ్చినన్
సమ్మతిఁగొంటిమయ్య!మన♦సా వచసా నినుఁగాకయన్యులన్
నమ్మఁగఁబోము బ్రోవుము స ♦ నాతన! కూడలి సంగ...

చ॥ ఇనునుదయంబుగాక మును ♦ పే తమనామము లుచ్చరిం
పుచున్
మనమున భక్తినుంచి ఋజు♦మార్గమునం జనిస్నానమాడిశు
ద్ధినిగొని నీదుమంత్రమును ♦ దేవకుఁదేవకు సంస్మరించినన్
మునియగుఁగాదె? నీపదముఁ ♦ బొందఁడె? కూడలిసంగ...

ఉ॥ మెత్తని మానసంబును స♦మేయగుణంబులు గల్గువాఁడవం
చుత్తములెల్లఁజెప్ప విను♦చుండి ముదంబున నిన్నుఁజేరియా
పత్తులఁబాపుకొందుమని♦ప్రార్థనసల్పుచు నుంటినయ్య! దే
వోత్తమ! ప్రోవ్రమా!కరుణ ♦ నుంచుమ!గూడలి సంగ...

చ॥ "శరణ"నువారి రక్షణము♦సల్పుటగాదె? ఘనమ్మునీకునో
పరమశివా! మహాత్మ! సుర♦పాలనతత్పర! మంగళాంగ!నీ
"శరణ"నివేఁడుకొంటి నని♦శంబును నీవని నమ్ముకొంటి నీ
వరములొసంగి ప్రోవుము శి♦వాప్రియ! గూడలి సంగమే...

చ॥ పురహర!మమ్ముఁబ్రోవు మటుఁ♦బ్రోవక మానిన నీవుగాక మా
కొరులిఁక నేరు లేరు దమ♦ కు న్ననుఁబోలిన దీనుఁడెందునం
దొరకఁగఁబోఁడు గానఁ గృప♦తో నెటులైనను దప్పదంచున
న్నరమర లేకగావుముపు♦రాంతక! గూడలి సంగమేశ్వరా.

ఉ॥ సర్వమయాత్మకుండవను ♦ సంగతి సత్యమదెట్టులన్న స
త్పర్వము మేషమాసమునఁ♦బ్రప్రథమంపు దినంబునందునీ
యుర్వియె యీనినట్లు జను♦ లుండుచు నందఱుజాతిభేదము
ల్సర్వముఁవీడి వర్తిలఁద ♦ లంతురు గూడలి సంగమేశ్వరా.

ఉ॥ నీమహిమం బదెంత యని♦ నేఁగొనియాడఁగ నేర్తునయ్య చే
తోముద మొంది నిత్యము న ♦ తుల్ ఘటియింతుఁద్వదర్ప
ణంబుగా
స్వామి ! కటాక్షవీక్షణ మొ♦సంగి జగన్నుతమైనయట్టి నీ
నామజపంబునిమ్ము కరు ♦ ణంగని గూడలి సంగమేశ్వరా.

ఉ॥ గోపురముల్ రచించియును ♦ గోడలు చుట్టును గట్టియుం
చుచుఁ
కూపతటాకముల్ గొలువు♦కూటముల స్సుఖమండపంబులం
దోపులనుంపుచుఁ ముదము ♦ తో నినుఁగొల్చుచు నుం
డు వారుగా
యీపురవాసులెల్లఁ బర ♦ మేశ్వర ! కూడలి సంగ...

ఉ॥ స్త్రీలును బూఁకపాళియు న ♦ శేషజనంబులు వేనవేలుగా
బాలురు వృద్ధులెల్ల నెడఁ♦బాయక సంగమవారియందె స్నా
నాలు జపాలు గార్యకర ♦ ణంబులు బానములెల్లఁ జేతు రే
కాలముఁ బుణ్యమైన యుద ♦ కంబని కూడలి సంగమె...

ఉ॥ వేఱొకనీరుగ్రైకొనరు ♦ వీధుల సందులఁ గ్గలు నా యకూ
పారముఁ బోలుకూపముల ♦ పాలికిఁ బోరొకరైన నిమ్నగా
సారతరాంబుపాపమె ప్ర♦శస్తమటంచుఁ దలంచి యందఱుం
గోరుదు రానదీజలముఁ ♦ గ్రోలఁగ కూడలి సంగమేశ్వరా.

చ॥ పురహర ! గంగఁదాల్చితని * పొంగగఁ బోకుము నీదు
శాఃఖ్ప యా
సురసరిదంబువొక్కటియ *చూడుము కూడలి నీదుభక్తులా
సరసుల హో! నదీద్వితయ*సంగమవారిని సర్వకాలముం
శిరములఁదాల్చి పోదురిలు *సేంగ కూడలి సంగమేశ్వరా

ఉ॥ నేలయుమిన్ను నంతయును*నీవగుటం గరుణామయుండవై
యాలయమందనిన్నుఁగన * నందఱుం గడుగష్టముంచునే
కాలము సేవ్యపరానటుల * క్షూత్రధరమైమఱి వేరెయుంటివో
కాలగళా ! మహాత్మ ! మముఁ * గావుము కూడలి...

ఉ॥ చండికతోడ నిన్నుఁ జన * సన్నుతవైభవ మొప్పఁ దొండమా
నుండనుచక్రవర్తి సుగు * ణుండు ప్రతిష్ఠను సల్పినంత భూ
మండలమందుఁ గల్గు జన * మండలి బ్రోచుచు నెల్లకాలమూ
కొండకుఁ బైన నీవు నెల * కొంటివి గూడలి సంగమేశ్వరా

ఉ॥ మున్ను బుధుల్ వచింప రస * పూరితమై దగు నీదుగాథలన్
బిన్నతనాన వింటి నతి * విశ్రుతమై జనవంద్యమై మహా
సన్నుతమౌచుఁ బశ్చిమ ది * శన్నగరాజమగస్త్యపర్వతా
ఖ్యోన్నతినుండెనంచు సుగు * ణోజ్జ్వల ! గూడలి...

ఉ॥ అందునగస్త్యమౌని యొక * యాశ్రమమున్ రచియించి
శిష్యులం
గొందఱఁ గూడి యుండ నను * కూలము నౌటఁ దపంబు
సల్పియిం
పొందుచునుంట నయ్యచల * మున్ మునిపేర నగస్త్యశైలమం
చందఱువాడుచుండిరి శు * భాన్విత! గూడలి సంగమే...

చ॥ వరమగు నామహీధ్రమున * స్వర్ణముఖీనది పుట్టి వృద్ధమై
బిఱబిఱవచ్చి చంద్రగిరి * వెంబడిగాఁ బ్రవహించి క్షేత్రమై
కరమరుదారి దక్షిణపు * కాశియనంబడు గాళహస్తికిన్
బరిసరమౌచువచ్చెను బ్ర * వాహము గూడలి సంగ...

ఉ॥ వచ్చుచునుత్తరాభిముఖ * ప్రాఙ్ముఖయై ప్రవహించి చెచ్చెరన్
ముచ్చటఁ గూర్చుచున్ జనుల * పూజలఁ బొందుచు మధ్య
మధ్యలన్
వచ్చు జలంబులం దనప్ర * వాహములోపలఁ జేర్చుకొంచుఁ దా
నిచ్చుచుఁ బ్రాక్సముద్రమున * కేగెను గూడలి సంగ...

ఉ॥ పావనమంచునీనదికిఁ * బ్రక్కల నారదతుంబురాది స
ద్భావులనేకమౌనులు స*దాశివ! నిజ స్వసమాఖ్యలంబ్రతి
ష్ఠావిధినుంచుచుం దపము*సల్పుచునుండ నగస్త్ర్యమానియుం
భావమునందలంచెను బ్ర * భావము గూడలి సంగమే...

ఉ॥ ఇట్టుదలంచి యీమహిమ * నెంతయుఁగాంచఁగ నేగు దెంచి యీ
చుట్టుఁజరించి క్షేత్రములఁ*జూచుచుఁబూజల సల్పుచుండిదా
వట్టులసేయు నెంచి పద*మారయుచుం జనుదెంచియిందు నీ
గట్టున నొక్కవన్మహిమఁ * గాంచెను గూడలి సంగ...

చ॥ వరసరస ప్రధానలగు * స్వర్ణముఖీఘనచూతవాహినుల్
సరసను జేరి లోకకలు * షంబు లడంపఁగ నేకమౌటయుం
మరలను జీలిపోవుటయు*మంగళమంచుఁదలంచి మాని భా
సురమగు నీప్రభావమును*జూచెను గూడలి సంగమేశ్వరా.

చ॥ ఇలవయి తొల్లి చూతనది * యే సహకారనదీసమాఖ్య చే
వెలయుచునుండె నన్పలుకు * వింటిని దీని నిజంబదెంతయో
తెలియఁగరాదు, ప్రస్తుతము * దీనినె మామిడికాల్వయం చు లో
కులువచియించుచుంద్రు నయ * కోవిద! గూడలి సంగ...

ఉ॥ లోకములోన నొక్కనది*లోన ననేకములైనవాహినుల్
ప్రకటమొప్ప నైక్యమయి ♦ పాఱుచునుండుటగల్గుగాని యి
క్లైకతనొంది వేఱగుచు ♦ నేగుటలెందును గానరాదు నే
రా? కడుఁజోద్యమంచు ముని ♦ రంజిలె గూడలి సంగ...

చ॥ సురవరులెల్లరీమహిమఁ ♦ జూచుచు సంస్తుతులాచరించి స
త్వరగతిఁజీలిపోయెడు ప్ర♦వాహము వాయువుఖంబువేగమై
వరలుటఁగాంచి యీనదిని ♦ వాయుమహానదియంచుఁ
బల్కి రా!
రదిగిరి స్వర్గధామమున ♦ కప్పుడు కూడలి సంగమేశ్వరా.

ఉ॥ భాసురమైనయీనదియు♦వాయుమహానదియంచు జెప్పఁగా
వాసిచెలంగి క్రుంకి చను *వారల పాపములెల్లఁబాపి సం
తోషముఁగూర్చుచుండుట న ♦ తుల్య ఘటియింపుచునచ్చు
చుండిరా
యీపమయంబులన్మనుజ ♦ లందరు కూడలి సంగ...

ఉ॥ అంతటినుండివాయునది ♦ యందలినీరము జల్లనౌటచే
వింతగ శీతవాయునది ♦ పేరఁజెలంగుచుఁ జల్లగాలి నా
మాంతరమొంది పెంపుగనె♦నానదిసంతతవాహయీచు న
త్యంతసుఖంబులిచ్చుచు ది ♦ గంబర ! కూడలి సంగ...

ఉ॥ చల్లనినీటివాయునది ♦ చల్లనిగాలినదీ సమాఖ్యచే
ఫుల్లసరోజపాళి వరి ♦ పూర్ణవిలాసము నింప గుంపులై
హల్లకముల్ సెలంగ నెఱ ♦ యంచలపిండు ముదంబుఁ
గూర్చఁగాఁ
దెల్లనినీటఁ పెంపెసఁగెఁ ♦ దేటగ కూడలి సంగమేశ్వరా.

ఉ॥ నాటికినాటికిన్ భువి జ ♦ నంబులమాటలు మారుచుంటనా
నాటను జల్లగాలినది♦నామముమారుచు వచ్చి వచ్చి యీ
నాటికి జల్లకాల్వయను ♦ నామమునంగడుసుప్రసిద్ధమై
కోటకు వెంజడిం జనియె ♦ గొబ్బున కూడలి సంగమే...

ఉ॥ ఇంతఁదలంచి హాని దప ♦ మెంతయుఁజేయ మహాను
కూలమై
చెంతను శైలమొక్కటి వి♦చిత్రముగాఁగనుపించుచుంట శ్రీ
కాంతుడనాథరక్షకుఁడ ♦ ఘంబులఁబాప జనార్దనాఖ్యుఁడై
యంతకు మున్నె యుంటగనె ♦ నాముని గూడలి సం...

ఉ॥ ఇంమువసించి దాఁదపము♦ నెప్పుడు సేయఁగఁగుంభజుండు ని
న్నిందుఁబ్రతిష్ఠసల్ప మది♦ నెంచి జలంబులఁ గ్రుంకఁగంతమం
దొందినయక్షమాల భువి♦నుంచినయంతనె సంగమేశ్వరా
ఖ్యం దగులింగమైతివని ♦ రార్యులు గూడలి సంగమే...

ఉ॥ అంతటహాని నిన్నుఁగని ♦ హాసవికాసము లుప్పతిల్ల శ్రీ
కాంతుఁడు నీవు శైలమును ♦ గల్మషరాశివిభంగ రంగ ద
త్యంతతరంగపంక్తుల నో ♦ యారముగుల్కు. మహానదీ
యుగం
బంతయుఁగూడెనంచు ముద ♦ మందెను గూడలి సంగ...

ఉ॥ ఇట్టులవింటిఁబూర్వకథ ♦ నీశ ! భవచ్చరితంబునెల్ల నే
నట్టులనిశ్చయించితి స్వ♦యంభువహాచుఁద్వదీయలింగమీ
గట్టునఁబుట్టెనంచఘ ని♦ కాయముఁబాపునటంచు నెంచి ని
ష్పట్టున నీచరిత్రమును ♦ వ్రాసితి గూడలి సంగమేశ్వరా

చ॥ పరమదయాసముద్ర! నిజ ♦ భక్తజనావన! యీశ! నీవు నా
సరసిజలోచనుండు ముని♦సంస్తుతిపాత్రుఁడు నీదుమిత్రుఁడుఁ
సురవరసన్నుతుండు మధు♦సూదనుఁడైన జనార్దనుండు మీ
రిరువురు మమ్ముఁబ్రోవవలె నెప్పుడు గూడలి సంగమే...

ఉ॥ చిన్నతనాననుండి మిము ♦ సేవ, యొనర్చుచునుంటి నాకుమీ
కన్నను వేఱువారలొక ♦ రైనను లేరని నమ్మికొంటి నన్
మన్ననఁ బ్రోవుమంటిని న ♦ మామియటంటిని మమ్ముఁ బ్రోవ
రా
కున్న ఘనంబొ? కీర్తికర ♦ మో? యిది కూడలిసంగమేశ్వరా

చ॥ సురగణ యక్ష దైత్య బల ♦ సూదన దివ్యకిరీట కోటి భా
సురతర దివ్యరత్నచయ ♦ సుందర కాంతివిలాస విభ్రమా
కర తవ పాదపద్మయుగ ♦ క్రమమహా మకరందపాన త
త్పరులము మమ్ముఁ బ్రోవుము కృ ♦ పామతి కూడలిసంగ...

ఉ॥ దీక్షవహించి భక్తులకు ♦ దివ్యవరంబు లొసంగునట్టి కా
మాక్షి మదంబ నవ్యదర ♦ హాసముఖాంబుజమైననీకు ఫా
లాక్ష! వచింపదే? సుతుల ♦ మా మముఁ బ్రోవుమటంచు
మేము మీ
కుక్షి జనింపలేదె యిది ♦ కోపమే? కూడలిసంగమేశ్వరా!

ఉ॥ బిడ్డలఁగన్నవారు దమ ♦ బిడ్డలు మూర్ఖులు బిచ్చివారలున్
జెడ్డతనంపువారలును ♦ జెప్పినమాటలఁద్రోయువారలున్
మడ్డితనంపు వారయిన ♦ మన్పకపోదురె, మీరునట్లు మీ
బిడ్డలమైన మమ్ముఁదయఁ ♦ బెంపుము కూడలిసంగమేశ్వరా

ఉ॥ నీకు నమస్కరింతుఁగమ ♦ నీయవిలాసినియైన గౌరికిన్
జోక జొహారొనర్తు నుత్రి ♦ శూలపినాకములన్ భజించెద
న్నాకరముల్ మొగుడ్తు వృష ♦ నాయకుగూర్చి భవత్సు
తాళికిన్
శ్రీకర! భక్తితోడ నతిఁ ♦ జేసెద కూడలిసంగమేశ్వరా!

ఉ॥ మంగళమయ్యె! నీకు శివ!♦మంగళమౌతుహిమాద్రికన్యకున్
మంగళమౌ గజానన కు♦మారులకున్ శుభమంగళంబు నీ
గంగకు మంగళంబు శశి♦ఖండ పినాక కపాల శూల సా
రంగ వృషోత్తమాదులకు♦రంగుగఁ గూడలి సంగమేశ్వరా!

ఉ॥ తిన్నెలపూడివాసుఁడు సు♦ధీనిధి కోటమరెడ్డి వంశ సం
పన్నుఁడు సాధుమిత్రుఁడు కృ♦పాళుఁడు రాఘవరెడ్డి నాముఁడున్
పున్నముని చ్చు నీశతక♦మున్ రచింపఁగఁబ్రోత్సహించె సా
ఖ్యోన్నతిఁగూర్చు మాతనికి♦నొప్పుగ గూడలిసంగమే...

ఉ॥ గూడలి రామనాముఁడను♦కూలగుణుండు ద్వదీయ భక్తుఁడున్
బాడబవంశజుండు గురు♦భావుఁడు వృద్ధిమగ్వరుండు వా
కాగు నివాసుఁడీశతక♦కల్పనకై దగుకొన్నిగాథలన్
వేడుకతోడఁజెప్పి విని♦పించెను గూడలిసంగమేశ్వరా!

ఉ॥ జూటురు పద్మనాభ ఘన♦సూరికుమారుఁడ భూసురుండ వా
కాటిపురీనివాసుఁడ వి♦కాసభరద్వాజగోత్రజాతుఁడ
న్నేటికిఁ నీకృతిన్నుడువ♦నేర్చిన లక్ష్మినృసింహనాముఁడన్
ధాటిగ నన్నుబ్రోవుము స♦దాశివ! గూడలిసంగమేశ్వరా!

ఓం తత్సత్ శ్రీసంగమేశ్వరార్పణమస్తు.

మావద్ద దొరుకు గ్రంథములు.

1.	నాగేశ్వర శతకము	రు॥ 0—2—0
2.	వేణుగోపాల కృష్ణశతకము	0—2—0
3.	సంగమేశ్వరశతకము	0—2—0

అముద్రిత గ్రంథములు.

1. కమలవతీవసంతము (డ్రామా).
2. శ్రీరామ చిత్రకూటము (డ్రామా).
3. కుమార విజయము (ప్రబంధము.)

అడ్రెస్,

జాటూరు లక్ష్మీనరసింహాచార్య,

కాకాడు పోస్టు,

గూడూరు తాలూకా,

(నెల్లూరు జిల్లా.)

13624